www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 16 మార్చి 2024

5

తిరుపతి

19వ తేదీ వరకే ఎపి రీసెట్ దరఖాస్తుల గడువు

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలోని యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పిహెచ్‌డీ సీట్ల భర్తీకి చేపట్టిన ఏపీ రీసెట్ – 2023 దరఖాస్తు గడువు ఈ నెల 19 వ తేదీతో ముగియనుంది. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ రీసెట్ – 2023 కన్వీనర్ ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు కోరారు.

తెల్లారేసరికి...సర్దుకున్నారు..!

నిన్న ఆరణికి వ్యతిరేకంగా...

తిరుపతిలో ఆరణి శ్రీనివాస్ ప్రచారం
సుగుణమ్మకు న్యాయం చేస్తామని హామీ
పవన్ మాటే వేదం అంటున్న పసుపులేటి
సత్యవేడు నుంచి పోటీ చేస్తా : జేడీ రాజశేఖర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతిలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ పోటీలో ఉంటారని ప్రకటించిన వెంటనే జనసేన, టిడిపి నాయకులు ఊగిపోయారు.. 'ఆరణి గో బ్యాక్' అంటూ గురువారం ప్రతాపం చూపారు. శుక్రవారం రామతులసి కల్యాణ మండపంలో మరోసారి సమావేశం అయ్యి 'లోకల్'కు ప్రాధాన్యత ఇవ్వాలని అధినేతల దృష్టికి తీసుకెళ్లాలనుకున్నారు.. తెల్లారేసరికి ఏమయ్యిందో తెలియదు.. ఆలయానికి ఆరణి శ్రీనివాస్, పసుపులేటి హరిప్రసాద్ కలిసి వచ్చారు. కాకతాళీయంగానే అయినా అదే ఆలయంలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి ఎదురుపడి పలకరించుకున్నారు. ఏమైతేనేం తెల్లారేసరికి 'నిప్పు' చల్లారింది. సుగుణమ్మకు ప్రోటోకాల్ పరిధిలో పదవి ఇచ్చి న్యాయం చేస్తామని అధినేత నారా చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చినట్లు సమాచారం. తిరుపతిలో టిడిపి శ్రేణుల్లో నిరుత్సాహాన్ని పోగొట్టే బాధ్యతను సుగుణమ్మపైనే ఉంచినట్లు తెలుస్తోంది. తిరుపతిలో వలస వచ్చిన ఆరణి శ్రీనివాస్‌కు టిడిపి, జనసేన నేతలు ఆహ్వానం పలికితే, సత్యవేదులో ఆదిమూలం స్థానంలో జేడీ రాజశేఖర్ అయిన తానే పోటీ చేస్తానని స్వయంగా ప్రెస్‌మీట్ పెట్టారు. అధినేత చంద్రబాబునాయుడు తనకు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. తెల్లారేసరికి మార్పులు చేర్పులతో తిరుపతిలో జనసేన అభ్యర్థిగా ఆరణి శ్రీనివాస్ ఓకే అయ్యారు. అయితే సత్యవేదులో జేడీ రాజశేఖర్ పోటీ చేస్తానని ప్రకటించడంతో అధినేత చూపు ఆదిమూలం వైపు ఉంటుందో, జేడీ రాజశేఖర్ వైపు ఉంటుందో వేచి చూడాల్సిందే.

శుక్రవారం తిరుపతి స్థానికులంతా కలిసి రామతులసి కల్యాణ మండపంలో సమావేశం అవ్వాలని భావించినా ఆ సమావేశం వాయిదా పడింది. పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవడం వల్లనే గురువారం రగిలిన 'అగ్గి' చల్లారిపోయిందని తెలుస్తోంది. శుక్రవారం తిరుపతి జనసేన ఎంఎల్ఎ అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు కపిలేశ్వర ఆలయం వద్ద అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. తర్వాత గంగమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. జనసేన అధినేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆరణి శ్రీనివాస్‌తో కలిసి ఉండటం విశేషం. గురువారం ఓ హోటల్లో జరిగిన సమావేశంలో పసుపులేటి హరిప్రసాద్ హాజరై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. తెల్లారేసరికి ఆరణి శ్రీనివాస్‌తో కలిసి ప్రత్యక్షమయ్యారు. అయితే తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్

నేడు ఆరణితో కలిసి ప్రచారం

మాత్రం ప్రచారంలో ఎక్కడా కనబడలేదు. శుక్రవారం జరగాల్సిన సమావేశం వాయిదా పడిందని, త్వరలో మరో తేదీ ప్రకటిస్తామని వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం పెట్టారు. అయితే అధినేత పవన్‌కల్యాణ్ మాత్రం లోకల్, నాన్ లోకల్ సమస్యను పక్కన పెట్టి జనసేన అభ్యర్థి గెలిచేలా పనిచేయాలని, లేదంటే క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడం వల్లనే జనసేన నేతలు మెత్తబడినట్లు సమాచారం. టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్‌లను పదవుల ఆశ చూపి సర్దుబాటు చేయడంతో టిడిపి, జనసేన నేతలు కలిసి ఒకే తాటిపైకి వచ్చి ఆరణి శ్రీనివాస్‌ను అభ్యర్థిగా అంగీకరించినట్లే.

సత్యవేడు నుంచి పోటీ చేస్తా : జేడీ రాజశేఖర్

సత్యవేడు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా ఆదిమూలం పేరు ఖరారయ్యింది. అయితే సత్యవేడు ఎంఎల్ఎ అభ్యర్థిగా తాను పోటీ చేస్తానని జేడీ రాజవేఖర్ తిరుపతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. కార్యకర్తలంతాను తాను పోటీలో ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఒకవేళ ఆదిమూలంకే టిక్కెట్‌ను అధినేత ప్రకటిస్తే, జేడీ పరిస్థితి ఏంటన్నది వేచి చూడాల్సిందే.

పరీక్షల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

రేపు ఎపిపిఎస్‌సి గ్రూప్ 1 పరీక్ష : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈనెల మార్చి 17తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్– 1 పరీక్ష కోసం పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష నిర్వహణకు సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు ఉండరాదని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల మార్చి 17 న ఆదివారం జిల్లాలో జరగనున్న గ్రూప్–1 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైజన్ అధికారులు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ – 1 పరీక్షలు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పేపర్ –1, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పేపర్ –2 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని అన్నారు. పరీక్ష ఆబ్జెక్టివ్ టైప్ లో ఉంటుందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.

తిరుపతి పట్టణ, రూరల్ పరిధిలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 9,377 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 16 మంది లైజన్ ఆఫీసర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకు రావాలన్నారు. గర్భిణీలకు, విభిన్న ప్రతిభావంతులైన అంధులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు పరీక్ష రాసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు. జిల్లాలో జరగబోయే ఏపిపిఎస్సి గ్రూప్ 1 పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఏదేని సమాచారం కొరకు కంట్రోల్ రూం నంబర్లను 9000665565, 9676928804 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఆర్డీఓ తిరుపతి నిశాంత్ రెడ్డి హాజరయ్యారు

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమైందని పత్తిపాటి వివేక్ తెలిపారు. స్థానిక తిరుపతిలోని ఆర్ఎస్ మాడా వీధిలో గల నగరపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నిమిత్తం రైటింగ్ ప్యాడ్స్ ,పెన్నులు తదితర విద్యా ఉపకరణములు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివేక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో 10వ తరగతి చాలా కీలకమైనదన్నారు .అందుకే తిరుపతి కార్పొరేషన్ పరిధిలో గల నగరపాలక ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి వారిని చైతన్యవంతులు చేయుటకు తమ వంతు బాధ్యతగా నందనం అకాడమీ ద్వారా విద్యా ఉపకరణాలు అందిస్తున్నామన్నారు. నందనం అకాడమీ గౌరవాధ్యక్షులు హరికష్ణ యాదవ్, ప్రధానోపాధ్యాయులు రేవతి, బి. మునికృష్ణ నాయుడు పాల్గొన్నారు.

వైసిపి మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా రఫీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

వైసిపి మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా రఫీ హిందూస్తానీని నియమించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డికి, ఎంఎల్ఎ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. భారీ మెజార్టీతో అభినయ్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు.

'డాలర్, బడి' లను కలిసిన పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రాపురం

చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని శుక్రవారం ఉదయం ప్రముఖ రియల్ ఎస్టేట్ డాలర్ దివాకర్ రెడ్డిని, రాష్ట్ర ఓబిసి కన్వీనర్ బడి సుధా యాదవ్‌లను శుక్రవారం ఉదయం కలసి తన విజయానికి సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల కన్వీనర్ ఏ. ఈశ్వర్ రెడ్డి, కత్తి సుధాకర్, వైకుంఠం శ్రీధర్ నాయుడు పాల్గొన్నారు.

పెట్లూరులో సాగు భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పెట్లూరు గ్రామంలో సర్వే నంబరు 12(1)లో వ్యవసాయ కూలీలు గత 20 సంవత్సరాలుగా చెట్టు తొలగించుకుని సాగుకు సన్నద్ధమవుతుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడం సరి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. ఎంతోమంది నిరుపేద వ్యవసాయ కూలీలు సెంటు పొలం లేక అనేక పర్యాయాలు ప్రభుత్వానికి పట్టాలు ఇప్పించమని విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. వీరికి ఎర్రజెండా అండగా ఉంటుదని, పట్టాలు ఇచ్చేంత వరకూ పోరాడతామన్నారు. పేదవారికి ఎకరా భూమి ఇస్తే సాగు చేసుకుని పిడికెడు అన్నం తినే అవకాశం ఉంటుందన్నారు. అపుడు ఉచిత పథకాలు ఆశించరన్నారు. లబ్ధిదారులకు రెండు ఎకరాల చొప్పున భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి అదే సర్వే నంబర్‌లో జగన్న ఇళ్ల నిర్మాణం చేపడితే ఫారెస్టు అధికారులకు కనిపించదని, అదే పేదవాడు సాగు చేసుకుంటుంటే ఎలా అడ్డుకుంటారన్నారు. పేదలకు భూములు పంచేంత వరకూ ఎర్రజెండా వారికి అండగా ఉంటుందన్నారు.

ఎర్రగుట్ట గుడిసెవాసులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - రేణిగుంట

కరకంబాడి పంచాయతీ పరిధిలో ఈనెల 13న విడుదల చేసిన ఇళ్లస్థలాల జాబితాలో అర్హులను సరిగ్గా గుర్తించలేదని ఇళ్లస్థలాల పోరాట కమిటీ పేర్కొంది. శుక్రవారం తహశీల్దార్‌కు కమిటీ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి సత్యశ్రీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అర్హులు మొత్తం 3,200 మంది ఉన్నారని, వారందరికీ న్యాయం చేయాలని, లేనిచో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెల్వరాజ్, ప్రశాంత్, దీప, కుమారి, రాధిక, మమత, రాజు, లిల్లి, చంద్రమౌళి, నాగరాజు పాల్గొన్నారు

శ్రీరామలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో 'పరిచయ్– 2024' పేరుతో ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేణిగుంట డిఎస్పి ఎస్. భవ్య కిషోర్ హాజరై మాట్లాడారు. ఇంజనీరింగ్‌కు, సైన్స్‌కు ఉన్న సంబంధాలను వివరించారు. ప్రస్తుత తరుణంలో ఇంజనీర్ల ఆవశ్యకతను ఉదాహరణలతో చెప్పారు. ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, కళాశాల విద్య విద్యార్థి భవిష్యత్తుకు మరింత పటిష్టతను అందజేస్తుందన్నారు. విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా శ్రీరామ కళాశాలలో అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అకడమిక్ లో ప్రతిభ కనబరిచిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జయచంద్ర పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో తిరుపతి రికార్డ్ : భూమన అభినయ్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

అభివద్ధిలో భాగంగా తిరుపతి నగరంలో వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్టుల విషయంలో దేశంలోనే తిరుపతి రికార్డ్ నెలకొల్పిందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, వైసిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో శుక్రవారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ ఐఎఎస్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు కేతం జానకి, కోటేశ్వరమ్మ, పుల్లూరు అమరనాధ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణపురం జంక్షన్ నుండి తిరుమల బైపాస్ రోడ్డు వరకు 1 కోటి 64 లక్షలతో తాగునీటి పైప్ లైన్, సత్యనారాయణ పురం సర్కిల్ నుండి జీవకోన అంబేద్కర్ విగ్రహం వరకు మరో సిసి రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా నవోదయ కాలనీ నందు 53 లక్షలతో ప్రయోగాత్మకంగా పరం పేవర్స్ రోడ్డును ప్రారంభించడం జరిగిందని, ఈ రోడ్డుపై వర్షం నీరు నిల్వ వుండకుండా భూమిలోకి ఇంకిపోవడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటికే 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 8 ఫ్రీ లెఫ్టులు, 10 స్లిప్ వే రోడ్లను నిర్మించడం జరిగిందని, రహదారుల నిర్మాణాలతో తిరుపతి నగరం రోజు రోజుకి అభివద్ధి వైపుకు దూసుకెళు తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోటూరి ఆంజినేయులు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, కాంట్రాక్టర్లు అప్పాను సురేంద్రనాథ్ రెడ్డి, సనత్ కుమార్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో శివరాత్రి ఉత్సవాలు సక్సెస్

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

అందరి సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ధూర్జటి కళాప్రాంగణంలో శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల విజయవంతంలో భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని, పాత్రికేయులను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆలయం తరఫున ఘనంగా సత్కరించారు. ఆలయ సిబ్బంది నిద్రాహారాలు మాని ఉత్సవాల విజయవంతానికి కషి చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో ఉత్సవాలను దిగ్విజయంగా ముందుకు సాగించినట్లు వివరించారు. ఆర్డీవో రవి శంకర్ రెడ్డి, డీఎస్పీ ఉమా మహేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, సీఐలు నరసింహా రావు, రారాజు పాల్గొన్నారు.

ఆర్‌కె రోజాకు సీటు ఇస్తే పార్టీకే నష్టం: మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

నగిరి నియోజకవర్గంలో మంత్రి రోజాకు మళ్లీ ఎమ్మెల్యే సీటు అధిష్టానం ఇస్తే నష్టపోక తప్పదని, తామెవ్వరం పనిచేయబోమని నగరి నియోజకవర్గ పరిధిలోని నింద్ర, పుత్తూరు, వడమాల పేట, విజయపురం, నగరి మండలాలకు చెందిన వైసిపి నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడమాలపేట జడ్పిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మంత్రి రోజా పట్ల నగరి నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసంతప్తితో ఉన్నారని, నియోజకవర్గ వైసిపి క్యాడర్ ఆమె ప్రవర్తన పట్ల విసుగుచెంది ఉన్నారన్నారు. జగన్ నాయకత్వంలో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కానీ మంత్రి రోజాకు ఎన్నికల్లో ఎటువంటి సహకారం అందివ్వమన్నారు. ఇదే విషయాన్ని అధిష్టానంకు తెలిపినా ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. నగరి నియోజకవర్గ వైసిపి పార్టీ క్యాడర్ కు వ్యతిరేకంగా

అధిష్టానం నిర్ణయం తీసుకుంటే నగరి స్థానాన్ని పార్టీ కోల్పోవాల్సి వస్తుందన్నారు. మాజీ ఎంపీపీ ఏలుమలై(అమ్ములు) మాట్లాడుతూ రోజా కోసం ఎన్నికల్లో కష్టపడి ఆమెను ఎమ్మెల్యేను, మంత్రిని చేస్తే ఇప్పుడు తమను వేధిస్తోందని, అధికారం చేతబెట్టుకుని ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. 'జగన్ ముద్దు–రోజా వద్దు' ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈసమావేశంలో ఎంపిటీసీ లక్ష్మీపతిరాజు, మాజీ సర్పంచి రవిశేఖర్ రాజు, ఎంపిటీసీ రెడ్డివారి భాస్కర్ రెడ్డి, సర్పంచి తులసీరామ్ రెడ్డి, మునీంద్ర, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ మహిళా కన్వీనర్‌గా భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అన్ని రంగాల్లో స్త్రీ పురుష సమానత్వం రావాలని, లింగ వివక్ష రూపుమాపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం సీఐటీయూ అనుబంధ ఆర్టీసీ మహిళా విభాగం స్థాఫర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. మహిళలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించడంతోపాట, చట్టసభల్లో మహిళా ప్రాధాన్యతను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్డబ్ల్యూఎఫ్ మహిళా విభాగం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా భాగ్యలక్ష్మి, కో–కన్వీనర్ గా శారద, సభ్యులుగా మస్తానమ్మ, వినీల, లిల్లీ, రాజేశ్వరి, శిరీష, మమత, రెడ్డి వాణి ఎన్నికయ్యారు. ఎస్డబ్ల్యూఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, శివకుమార్, సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

12 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి జిల్లా ఎస్పీ కష్ణకాంత్ పటేల్, సబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర ఆదేశాలతో తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగ రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద జరిపిన సోదాల్లో తమిళనాడు కడలూరు జిల్లాకు చెందిన శివ ప్రకాశం అనే వ్యక్తి వద్ద 12 కేజీల గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారని సెబ్ అధికారులు తెలిపారు. శివ ప్రకాశంను విచారించగా సదరు గంజాయిని ఒరిస్సా రాష్ట్రంకు చెందిన జితేందర్ అనే వ్యక్తి సరఫరా చేస్తున్నాడని, గంజాయి రవాణాతో సంబంధం కలిగిన తమిళనాడు కన్యాకుమారి ప్రాంతాలకు చెందిన రాజేష్ పై కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన శివ ప్రకాశం ను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్సై అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు రవి చిరంజీవి, కానిస్టేబుళ్లు మహేష్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

స్విమ్స్‌కి వస్తే 'భౌభౌ'

రోగులు, సహాయకులకు కుక్కల బెడద

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఉన్న జబ్బుకు చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం మాట దేవుడెరుగు, అక్కడ గ్రామసింహాలు (కుక్కల) నుంచి తప్పించుకోకపోతే బొడ్డు చుట్టూ 14 ఇంజెక్షన్లు వేసుకోక తప్పదు. అదేదో మారుమూల ప్రాంతంలోని ప్రాథమిక వైద్యశాల్లో కాదు. రాష్ట్రంలోనే పేరెన్నికగన్న, ధార్మిక సంస్థ టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్‌లో.

శ్రీవెంకటేశ్వరవైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్). దీనికి అనుబంధంగా దేశంలోనే మొట్టమొదటి మహిళా మెడికల్ కళాశాలగా పేరుగాంచిన శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల, దానికి అనుగుణంగా శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల ఆసుపత్రి. స్విమ్స్ నర్సింగ్ కళాశాల, ఫిజియెథెరపీ కళాశాల ఉన్నాయి. స్విమ్స్ వైస్‌చాన్సలర్ బంగ్లా, రిజిస్టర్ బంగ్లా, ఇతర అధికారులు, స్టాఫ్ క్వార్టర్స్, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఫిజియోథెరపి విద్యార్థుల హాస్టల్స్ ఆ ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉన్నాయి. 1200 పడకల సామర్థ్యంతో స్విమ్స్ నడుస్తోంది. ప్రతి రోజూ ఓపిల కోసం తిరుపతి జిల్లాతో పాటు చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకకు చెందిన రోగులు నిత్యం 3000 మందిపైగా వస్తుంటారు. ఇక ఇన్‌పేషెంట్లు, అత్యవసర వైద్యం కోసం వచ్చేవారు మరో 1500 మంది వరకు ఉంటారు. రోగులతో

స్విమ్స్ ప్రాంగణంలో కుక్కల స్వైరవిహారం

పాటు వారి సహాయకులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు, అధికారులు మరో 5వేల మంది అదనం. స్విమ్స్ పక్కనే వికలాంగులకు, మోకాళ్ల, తుంటి, ఎముకుల సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో చికిత్స అందించే దేశంలోనే మొట్టమొదటి ఎముకులు, కీళ్ల విభాగంలో సూపర్‌స్పెషాలిటీ బర్డు ఆసుపత్రి ఉంది. దేశంలో పిల్లల గుండె జబ్బులకు కోసం ఏర్పాటు చేసిన ఏకైక శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె ఆసుపత్రి ఉన్నాయి. దీనికి సమీపంలోనే ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల, రుయా ఆసుపత్రి, ఎస్‌వి మెడికల్ కళాశాల, చిన్న పిల్లల ఆసుపత్రి కలవు. ఇంతటి ప్రాధాన్యత గల ఈ ప్రాంతంలో రోగులకు దీటుగా కుక్కలు కూడా అధికంగానే ఉన్నాయి. స్విమ్స్ డైరెక్టర్ చాంబర్, ఇన్‌పేసెంట్లు వార్డు, క్యాంటీన్ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో కుక్కులు పడకేసి ఉంటాయి. నడవలేని పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఆ కుక్కల నుంచి తప్పించుకుని వార్డుకు, ఓపి విబాగానికి చేరుకోవాలంటే ఓ పద్మవ్యూహం దాటాల్సిన పరిస్థితి. రోగులు, కుక్కలు భయం భయంగానే నడవాల్సి ఉంటుంది. అటుగా వచ్చే వాహనాదారులు, పాదచారులపై కుక్కలు దాడికి పాల్పడుతున్నాయి. ఉన్న జబ్బులకే సూదులు వేసుకోలేక అవస్థలు పడుతుంటే కుక్క కాటుకి 14 సూదులు, అది కూడా బొడ్డుచుట్టు ఎక్కడేసుకునేది స్వామి అంటూ అటుగా వెళ్లేవారు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా స్విమ్స్ అధికారులు స్పందించి, అక్కడున్న కుక్కలను కార్పొరేషన్‌కు అప్పగించి, రోగులు, సహాయకులు, సిబ్బంది ఇబ్బంది పడకుండా చూడాల్సి ఉంది.

కాంగ్రెస్ జిల్లా ఎస్సీసెల్ చైర్మన్‌గా శివశంకర్

నియామక పత్రాలు అందిస్తున్న రాంభూపాల్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కాంగ్రెస్ తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా చిత్తూరు శివశంకర్, ఎస్సీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా కె పవన్ కుమార్‌లను నియమించారని ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. వెలువరి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారివురికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శివశంకర్, పవన్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో కీలక బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా అంకిత భావంతో పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మోహిన్ బేగం, రామ చంద్రరాజు, సుబ్రమణ్యం, గోపి, వినోద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఏఈ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక విద్యుత్ శాఖ ఇన్‌ఛార్జ్ ఏఈ పుణ్యకోటి శుక్రవారం పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మరమ్మతు, విద్యుత్ పోల్స్ వద్ద చెట్లు తొలగింపు వంటి పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అందరికీ ఆరోగ్యమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' లక్ష్యం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మారుమూల గ్రామాల్లో ఉన్న వారికి సైతం వారికి అవసరమైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని దొరవారి సత్రం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. తనయాలి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శుక్రవారం నిర్వహించారు. 250మంది రోగులకు వైద్య సేవలు అందించారు. బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులకు పలు పరీక్షలు చేసి అవసరమైన ఉచిత మందులు అందించారు. 18 మంది కంటి చూపు లోపాలున్న వారికి ఉచిత అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూపరింటెండెంట్ రఘురామయ్య, ఉప్పమల జిస్తు కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపూర్ణమ్మ, పిహెచ్‌ఎన్, పద్మావతి, సూపర్వైజర్ మైథిలి, గోపి కిరణ్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్‌ఎమ్, హెల్త్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలు, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా వినియోగదారుల హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ అధ్యక్షతన వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు రాజారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వివిధ రకాల మోసాలపై వివిధ స్థాయిల్లో వినియోగదారుల ఫోరమ్‌లలో కేసు నమోదు చేయవచ్చు, వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ అధ్యక్షత వహించి, 2024 సంవత్సరానికి సంబంధించిన థీమ్ వినియోగదారుల కోసం ఫెయిర్ అండ్ రెస్పాన్సిబుల్ ఏఐని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.భద్రమణి, డా.ఉమారాణి, వాణిజ్య విభాగం విభాగాధిపతి డా.ఎ.మల్లేశ్వరీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రీపోలింగ్ కేంద్రాల్లో పోలీస్ కవాతు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురం మండలంలో గత సాధారణ ఎన్నికలలో రీ పోలింగ్ జరిగిన 6 గ్రామాలలో స్థానిక ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ పోలీసుల ద్వారా పోలీస్ కవాతు శుక్రవారం నిర్వహించారు. మండలంలోని వెంకటరామాపురం, కమ్మపల్లి, ఎన్ ఆర్ కమ్మపల్లి, సిఖ పల్లి, కొత్త కండ్రిగ, కుప్పం బాదూర్ గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవచ్చునని, ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే విధంగా పరిస్థితులు ఉంటే వెంటనే 9440796731 ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ చిరంజీవి కోరారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి మండలంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సి ఐ రామయ్య తెలిపారు.

స్త్రీ, శిశు మరణాలు అరికట్టడమే లక్ష్యం: సీడీపీఓ

ప్రజాశక్తి -వెంకటగిరి : స్త్రీ, శిశుమరణాలు అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని సీడీపీఓ సంషాద్ బేగం పేర్కొన్నారు. శుక్రవారం వెంకటగిరిలో పోషణ పక్షోత్సవాలు నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులలో రక్తహీనత తో బాధపడుతున్న వారు, బరువు తక్కువ, వయసుకు తగిన ఎత్తు పెరగని వారి పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. వారంతా పౌష్టికాహారం తీసేలా పర్యవేక్షించాలన్నారు. చిరు ధాన్యాల విశిష్టత తెలపాలన్నారు. ఈ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ, మహిళా రక్తహీనత కలిగిన వారిని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై ముగిసిన సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల రాష్ట్ర స్థాయి సెమినార్ శుక్రవారం ముగిసింది. రెండవ రోజు కడప , నెల్లూరు జిల్లా రైతులు పాల్గొన్నారు. ముగింపు సమావేశానికి సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ, ఎస్వీ వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక సభ్యులు డాక్టర్ పి వి సత్య గోపాల్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి సుధాకర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మురళీకృష్ణ, తేనెటీగల పెంపకం పై ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 10 నుంచి 20 మంది రైతులు శిక్షణ పై ఆసక్తి చూపిస్తే వారి జిల్లాల్లో శిక్షణతో పాటు నేషనల్ బోర్డు, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా సబ్సిడీ ఏర్పాటు చేస్తామని వక్తలు తెలిపారు.

పాపమ్మ మృతదేహానికి నివాళులు

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం చిందేపల్లి హరిజనవాడ సిపిఎం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తలారి బాలకృష్ణయ్య తల్లి పాపమ్మ (94) మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సేవ తత్పరుడు బిక్కిరెడ్డి ఆఫీసర్, టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాధం నాయుడు పాపమ్మ మృతదేహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగేరి పుల్లయ్య, గురవయ్య, రమణయ్య నాయుడు పాల్గొన్నారు.

పంట నమోదు పత్రాలు తీసుకోవాలి: ఏఓ

ప్రజాశక్తి -వెంకటగిరి : ఈ- క్రాప్ పంట నమోదు పత్రాలు పంపిణీ రైతు భరోసా కేంద్రాల వద్ద 2673 మందికి పంట నమోదు పత్రాలు రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పి సుజాత పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఈ- క్రాప్ పంట నమోదు పత్రాలు పంపిణీ చేసే విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రబీసీజన్(2023-24)లో మండి 2673 రైతులు 5449 ఎకరాల్లో సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ- క్రాప్ పంట నమోదు పత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రంను సందర్శించి వారివారి పత్రాలు తీసుకోవాలన్నారు.

ఏర్పేడు: ఏర్పేడు మండలం లో రబీ 2023-24 సీజన్ లో 8,729 ఎకరాలలో 4826 మంది రైతులకు ఈ -క్రాప్ యాప్‌లో పంట నమోదు పూర్తిచేశారు. దీనికి సంబంధించి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ నిర్వహించి, పబ్లిక్ అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఉంచారు. రబీ 2023-24 సీజన్ లో పంట నమోదు చేసుకున్న రైతులకు మార్చి 13 వ తేదీ నుండి పంట నమోదు ధృవీకరణ పత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామని మండలం లోని అన్ని రైతు సోదరులు తమ రైతు భరోసా కేంద్రాల ద్వారా సందర్శించి ఈ- క్రాప్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

అరెస్టులు హేయమైన చర్య: టీఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : నేడు జగన్మోహన్ రెడ్డి ఇంటి ముట్టడికి నిరోధించడానికి హేమంత్ రాయల్ ను అరెస్ట్ చేసి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి నిర్బంధించడం తగదని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హేమంత్ మాట్లాడుతూ పోలీసుల చేత అరెస్టులు చేయించడం అన్యాయమన్నారు. గ్రూప్-1 మెయిన్స్ లో జగన్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతం అయ్యాయని, ఒక్కో డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ రూ.2.50 కోట్లకు, ఒక డీఎస్పీ పోస్టు రూ.1.50 కోట్లకు అమ్ముకున్నారన్నారు. 30 డిప్యూటీ కలెక్టర్లు 25 డీఎస్పీ పోస్టులు అక్రమ భర్తీ ఏపీపీఎస్సీ మోసాలపై ఏపీపీఎస్సీ కార్యదర్శి పై కేసు అయినప్పటికీ ఛైర్మన్ గౌతమ్ సవాంగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏమాత్రం నైతిక విలువలు ఉన్న జగన్ రెడ్డి రాజీనామా చేయాలని గ్రూప్ వన్ మెయిన్స్ లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినాయని ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సచివాలయ సిబ్బంది నిర్వాకం!

- అనధికార సెలవు - ప్రజలకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం బిఎన్ కండ్రిగ మండలంలో గాజులపెళ్లూరు సచివాలయ సిబ్బంది సొంత పనుల నిమిత్తం సచివాలయ కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లారు. వివిధ పనుల నిమిత్తం అక్కడికి వెళ్లిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'మారుమూల ప్రాంతం ఇక్కడికి ఎవరూ రారు..ఎవరూ.. ఏమీ ప్రశ్నించరులే' అని భావించారేమో.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా అక్కడి సిబ్బంది ఇలా సచివాలయానికి తాళం వేసుకొని వెళ్లడం వారికి పరిపాటిగా మారిపోయిందని, ఇకనైనా ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

సచివాలయానికి తాళం వేసిన దృశ్యం

ఈఓ వివరణ

ఇదే విషయంపై సంబంధిత ఈవో రామకృష్ణయ్యను ప్రశ్నించగా 'కొత్తగా వచ్చిన ఎంపీడీఓను మర్యాద పూర్వకంగా కలిసేందుకు వెళ్లాము. మిగతా సిబ్బంది ఫీల్డ్ మీదికి వెళ్లారని లోపల సామగ్రిని ఎవరైనా తీసుకెళ తారని తాళాలు వేశాము..' అని తెలిపారు.

ఉపాధ్యాయ అక్రమ బదిలీలపై నిరసన

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: విద్యా శాఖలో 1200కు పైగా అక్రమ బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తడ, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండల శాఖల నాయకులు నిరసన చేపట్టారు. సూళ్లూరుపేట మండలంలో అచ్చుకట్లలో ఒకరికి, మన్నారు పోలూరు హైస్కూల్లో ఒకరికి, తడ మండలంలో ఇద్దరికీ, దొరవారి సత్రం మండలంలో ఇద్దరికీ దొడ్డిదారిన బదిలీలు ఆర్డర్లు వచ్చాయి. ఈ బదిలీలను నిరసిస్తూ యుటిఎఫ్ సూళ్లూరుపేట తహశీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఉపాధ్యాయ కౌన్సిలింగ్ విధానానికి తూట్లుపొడిచి, అక్రమ బదిలీలను ప్రభుత్వం బేషరతుగా చిత్తశుద్ధితో ఆపాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యుటిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.జే.రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ కేఎంఎస్ సునీల, జిల్లా కార్యదర్శి కావూరు ప్రభాకర్, సూళ్లూరుపేట అధ్యక్షులు ఎం. రామ్మూర్తి, ఓ.శ్రీనివాసులు, వెంకటస్వామి, శ్రీనివాసులు, గాలి ఉషారాణి, మహిళా కమిటీ కన్వీనర్లు సిహెచ్ రాజేశ్వరి, ధనలక్ష్మి, బొబ్బిలి చంద్రశేఖర్, సిహెచ్ ఆయన భాస్కరు, జెవిపి అధ్యక్షులు కే. రాజేష్ బాబు మూడు మండలాలకు చెందిన 30 మంది నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సమ్మె కాలానికి జీతం ఇవ్వండి

- సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలానికి జీతం చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ పందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా డిసెంబర్ 26వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు సమ్మె చేసిన కాలానికి 16 రోజులకు జీతం ఇవ్వాలని, సంక్రాంతి కానుక వెయ్యి రూపాయలు ఇంతవరకు మున్సిపల్ కమిషనర్ మంజూరు చేయలేదని, రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలో ఇప్పటికే అందించారన్నారు. గూడూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. కార్మికుల కష్టానికి ప్రతిఫలం అడుగుతున్నారే తప్ప వాళ్ళ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వెంటనే వారికి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. అనంతరం ఏవోకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జోగి శివ కుమార్, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు, బివిరమణయ్య, ఎస్ సురేష్, ఆర్ శ్రీనివాసులు, కెవిపిఎస్ ప్రసాద్, మున్సిపల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బి రమేష్, ధారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బి మురళి, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఏవోకి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

భవిత మార్చిన నేత జగన్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 'అక్కచెల్లెమ్మల భవిత మార్చిన నేత జగనన్న' అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శుక్రవారం పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 4వ విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ భారీ బహిరంగ సభకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. పుత్తూరు మున్సిపాలిటీకి రూ. 4.25 కోట్లు, పుత్తూరు రూరల్ మండలానికి రూ. 2.63 కోట్లు, వడమాలపేట మండలానికి రూ. 3.48 కోట్లు చొప్పున చేయూత చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 45 నుంచి60 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలను గుర్తించి చేయూత ద్వారా ప్రభుత్వం వారిని ఆదుకుంటోందన్నారు. పుత్తూరు, పుత్తూరు రూరల్, వడమాల పేట మండలాలకే నాలుగేళ్లలో రూ.40 కోట్లు అందించామని తెలిపారు. ఆసరా, సున్నవడ్డీ రుణాలు, చేయూ త, జగనన్నతోడు, బ్యాంకు లింకేజి, జగనన్న ఇల్లు పథకాలతో మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎ హరి, వైస్ ఛైర్మన్లు డి జయప్రకాష్, డి శంకర్. పీడీ ఏడి జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేయూత చెక్కుల పంపిణీలో పాల్గొన్న మంత్రి రోజా

చిన్నగొట్టిగల్లు: మహిళా సాధికారత సాధించడమే వైసీపీ ధ్యేయమని ఆ దిశగా జగనన్న పాలన సాగిస్తున్నారని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎన్నో

చేయూత చెక్కుల పంపిణీలో మంత్రి రోజా

సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి వాటిని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తుడా ఛైర్మన్, వైసిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 4వ విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల భవిత మార్చిన నేత జగనన్న అన్నారు. చేయూతతో అభివృద్ధి పథంలో మహిళలు నిలబెట్టిన ఘనత జగనన్న తోనే సాధ్యం అన్నారు. 45 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉన్న మహిళల కష్టాలను గుర్తించి చేయూత పథకం ద్వారా వారిని ఆదుకుంటోందన్నారు. చిన్నగొట్టిగల్లు మండలంలో నాగుగేళ్లలో 1,268 మందికి రూ.8.97 కోట్లు అందించారన్నారు. మనసున్న ముఖ్యమంత్రి తమను పాలిస్తున్నాడని, ప్రతి మహిళ నేడు గర్విస్తోందన్నారు. అనంతరం మహిళలకు రూ. 2.27 కోట్ల చేయూత చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, డి సిఎమ్మెస్ ఛైర్మన్ ఎస్ సహదేవరెడ్డి, జడ్పిటిసి స్వరూప, వైస్ ఎంపిపి దామోదర్ రెడ్డి, కన్వీనర్ కొండారెడ్డి, సర్పంచు లు మనోహర్, భూపాల్, రామ్మూర్తి, మునిరాం, ఎస్ మోహన్, కంభం శంకర్, నాయకులు మహేందర్ రెడ్డి, కదీర్, ఇర్షాద్, బావాజీ, అన్వర్, పాళెం నరసింహా రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ దేవేందర్ బాబు,సెక్రెటరీ మదన్మోహన్ రాజు, ఏపిఎమ్ కుమార్ స్వామి పాల్గొన్నారు.


చెక్కును పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రతి విద్యార్థినీ ఉత్తమంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

శ్రీనివాస తేజ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రత్యేక తరగతులు, పరీక్షలపై అవగాహన కల్పించి ప్రతి విద్యార్థినీ ఉత్తమంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని శ్రీనివాస తేజ కరస్పాండెంట్ సుధాకర్ పేర్కొన్నారు. మండలంలో శ్రీనివాస్ తేజ ప్రైవేట్ పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 100 కి 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే తమ ప్రత్యేకత అని, తమ పాఠశాలలో పరీక్షల సమయంలో విద్యార్థులను పాఠశాలలోనే ఉంచి వారికి ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక తరగతులను, పరీక్షలపై అవగాహన కల్పించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడమే తమ కర్తవ్యం అన్నారు. తమ పాఠశా లలో చదివిన విద్యార్థిని విద్యార్థు లు ఎంతో ఉన్నత స్థానంలో మంచి ఉద్యోగాలు చేస్తూ తమ పాఠశాల పేరు నిలబెడుతు న్నారని అందుకు తమకు ఎంతో గర్వంగా వుందన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు రుచికరమైన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థులు

ముస్లింలకు మెరుగైన జీవితం అందిస్తాం: సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ పాలనలో తీవ్రమైన అణచివేతకు గురవుతున్న ముస్లిం వర్గాలను ఆదరించి, వారికి మెరుగైన జీవితాన్నిచ్చే బాధ్యతను తీసుకుంటామని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసే ముస్లిం సోదరుల ఆశీర్వాదాలు తీసుకోవడానికి శుక్రవారం స్థానిక పూసలవీధి లోని యూసఫ్ మసీదు వద్దకు సుధీర్ రెడ్డి వెళ్లారు. ఆయనకు సంప్రదాయ చౌకమ్‌ను అలంక రించి, మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముస్లిం కుటుంబ సభ్యులు ఎదుర్కొం టున్న అనేక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు షేక్ నూర్ మొహమ్మద్, షేక్ రియాజ్, షేక్ జిలానీ, షేక్ షబీనా, షేక్ నాజు, డి.వి.నారాయణ, ముని రాజా యాదవ్, కోట చంద్రశేఖర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మసీదుకు విచ్చేసిన బొజ్జల సుధీర్‌రెడ్డి

సమన్వయంతో పనిచేయాలి

- వైసిపి నియోజక వర్గ పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా వుండి అభ్యర్థి మేరిగ మురళీధర్ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు ఎమ్మెల్సీ నివాసంలో వైసిపి ముఖ్య నేతలతో ఆ పార్టీ నియోజక వర్గ పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి శుక్రవారం సమావేశమయ్యారు. ఎన్నికలపై ఆయన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, నాశిన నాగులుతో ఆయన చర్చించారు. ఈసమావేశంలో వైసిపి నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయకుమార్, మహేంద్ర రెడ్డి, కోదండ రామయ్య, సురేష్ రెడ్డి, ముని, సాయి, హాషిం, అజీజ్ ఖాన్, గ్రామీణ మండల నాయకులు పాల్గొన్నారు.

రెండు పూటలా నీరందిస్తాం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణానికి రెండు పూటలా నీరందిస్తామని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణ సమీపంలో ఏర్పాటైన విందూరు వాటర్ వర్క్సను శుక్రవారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. వాటర్ వర్క్సలో పలు బోర్లు పనిచేయక పోవడాన్ని వారు గుర్తించారు. పట్టణ ప్రజలకు రెండు పూటలా తాగునీటిని సరఫరా చేయాలంటే అన్నీ బోర్లు పనిచేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం వుందని గుర్తించారు. సమాశమై చర్చించారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పట్టణంలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్ వర్క్స లో పనులు పూర్తి చేసి రెండు పూటలా నీరు సరఫరా చేస్తామని ఆయన వివరించారు. స్వచ్ఛఆంధ్ర ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ కండలేరు నీరు రాకపోతే తరచూ పట్టణ వాసులకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. విందూరు వాటర్ వర్క్సలో బోర్లు మరమ్మతులు చేస్తే ఇబ్బందులుండవని గుర్తించామని తెలిపారు. పట్టణ ప్రజలకు అన్నీ మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కోడూరు మీరారెడ్డి, చేవూరి విజయమోహన్ రెడ్డి, మల్లు విజయకుమార్ రెడ్డి, బోమిడి శ్రీనివాసులు, నాగులు, గోపాల్ యాదవ్, కోదండ రామయ్య, తాళ్ళూరు శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, మురళి, ముని, సాయి, సుభాన్ పాల్గొన్నారు.

బస్సులు కేటాయించకపోవడం పద్ధతి కాదు: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 17వ తేదీ చిలకలూరిపేటలో బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి బహిరంగ సభకు నిబంధనల మేరకు డబ్బులు చెల్లిస్తామని చెప్పినా ఆర్టీసీ అధికారులు బస్సులు కేటాయించకపోవడం మంచి పద్ధతి కాదని గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ చిలకలూరిపేట భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి కార్యకర్తలను తరలించేందుకు ఆర్టీసీ అధికారులను బస్సులు కేటాయించాలని కోరగా ఇంతవరకు కేటాయించలేదని వైసీపీ సిద్ధం సభకు భారీగా ఆర్టీసీ బస్సులు ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. అధికారులు చట్ట ప్రకారం విధులు నిర్వహిం చాలని అధికార పార్టీకి ఒక రకంగా ప్రతిపక్ష పార్టీకి మరో రకంగా వ్యవవహరించడం తగదన్నారు. గ్రూప్ వన్ పోస్టుల ఎంపికలో భారీ అవినీతి చోటుచేసుకుందని, ప్రజలు వాస్తవాలు అన్ని గమనిస్తున్నా రన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, రహీం, శివకుమార్, ఇజ్రాయిల్ , రవీందర్ రెడ్డి , నరసింహులు నాయుడు, గాయం రమణయ్య , సునీల్ , జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశిం సునీల్‌కుమార్

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి- చిట్టమూరు: ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దారు శ్రీనివాస శర్మ మండల అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ సమీపి స్తున్న నేపథ్యంలో మండల తహశీల్దారు కార్యాల యంలో పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో ఫ్లెక్సీ, బ్యానర్లు తొలగించాలని, విగ్రహాలు షేడ్ చేయాలని వాలంటీర్స్ ఎన్నికలో పాల్గొన కుండా చూడాలని, రాష్ట్ర ఎన్నికల కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి అదేశాల ప్రకారం నడుచుకోవాలని, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అరుణకుమారిని కలిసిన నాని

గల్లా అరుణకుమారికి కృతజ్ఞతలు తెలుపుతున్న పులివర్తి నాని

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారిని, ఆమె అనుచరుడు బడి సుధాయాదవ్‌ను పులివర్తి నాని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నాయకులను పులివర్తి నాని కలిసి తమకు సహకరించాలని కోరారు. నిజాయతీ, అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో ఈ నెల17వ తేది ఆదివారం పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉదయం 9 గంటల లోపు కంటి సమస్యలు వున్న వారు రావాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలని, ఈ శిబిరంలో కంటి చికిత్స, ఆపరేషన్లు అవసరమైన వారిని ఎంపిక చేసి చెన్నయ్ శంకర్ నేత్రాలయలో ఉచిత వైద్య సేవలు, భోజన వసతి కల్పిస్తామని తెలిపారు. రెటీనా, గ్లకోమా, ఆక్యులో ప్లాస్టీ చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు వివరాలకు క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు 8143337722 లకు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు.

పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి: సిడిపిఓ

ప్రజాశక్తి - ఓజిలి : ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకుని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సిడిపిఓ కె. ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ సెక్టార్‌లోని అరుంధతివాడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ శ్యామల ఆధ్వర్యంలో సూపరువైజరు సుజన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ కె ఉమామహేశ్వరి, వైద్యులు డేనియల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. విటమిన్స్, ప్రోటీన్లు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు ఏ ఆహార పదార్థాల్లో లభిస్తాయో గర్భిణులకు, బాలింతలకు, తల్లులకు వివరించారు. మహిళలు రక్తహీనత బారిన పడకుండా ఏ ఆహారం తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి సరస్వతి, టీచర్ విజయ , ఆషాబేగం బంగారమ్మ, స్వర్ణలత, ఆశ వర్కరు, గర్భిణులు, అంగన్‌వాడీ చిన్నారులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -రేణిగుంట : ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో వెంకటాపురం పంచాయతీ అన్నాసామీ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామగ్రిని ముఖ్య అతిథి మండల కో ఆప్షన్ సభ్యులు హాసన్ సాహెబ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హసన్ సాహెబ్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థులందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి విద్యార్థులు రావాలని కోరారు. జూలియన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందనే వీటిని అందించామన్నారు. పదో తరగతి నుంచి 8 సంవత్సరాలు కష్టపడి చదివితే జీవితాంతం సంతోషంగా గడపచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత గౌడ్, రవి కుమార్, శ్రీను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వైసిపి నుంచి పలువురు టిడిపిలో 30 మంది శుక్రవారం చేరారు. వీరికి నగరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పార్టీ కండువా లు కప్పి ఆ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కట్టుబడి కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆదేశించారు. పార్టీ కోసం పని చేసే వారిని గుర్తుంచుకుంటామని తెలిపారు. స్థానిక మాజీ సర్పంచ్ రంగారెడ్డి కుమారుడు చెంగారెడ్డి, శివయ్య, వడమాలపేట మండలంలో 30 మంది యువకులు పార్టీలో చేరిన వారిలో వున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, వడమాల పేట మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

వైసిపి సర్పంచ్ శంకర్ రెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఆనారోగ్యం కారణంగా ఇటీవల ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న దిగువూరు పంచాయతీ సర్పంచ్ శంకర్ రెడ్డిని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వుండాలని ఏ అవసర మున్నా తనకు తెలపాలని అధైర్య పడవద్దని అండగా వుంటానని భరోసా కల్పించారు. ఆయనతో పాటు ఎంపిపీ బాలం యుగంధర్ రెడ్డి, డీసి ఎమ్మెస్ ఛైర్మన్ సహదేవ్ రెడ్డి సర్పంచ్ భూపాల్, దేవీప్రసాద్ పరామర్శించారు.

కవి సమ్మేళనంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : న్యూఢిల్లీలోని కేంద్ర సాహిత్య అకాడమీ 70వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని బహుభాషా కవి సమ్మేళనం అనే జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంస్కృత భాష భారతీయ భాషల్లో ఉన్న ఔన్నత్యాన్ని తెలిపే చక్కటి కవితల్ని రచించి చదివి వినిపించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- JUDICIAL 1st CLASS MAGISTRATE :: PUTTUR
E.A. No.99 / 2021, E.A. No.234 / 2008
E.P. No.762005, O.S. No. 327 / 1987
BETWEEN :
K. Subbaramaraju (Died)
K. Lakshmamma and 3 others ....Decree - Holders
AND:-
K. Nagaiah Naidu (Died)
K. Lakshmamma and others
.....Judgment - Debtors
NOTICE TO RESPONDENTS NO.21, 23 AND 25 :-
R21 : Aruna, W/o Late Krishnamoorthy, Hindu aged about 42 years, Bazar Street, Vadamalapeta Village and Mandal, Tirupati district.
R23 : K. Chakradhar, aged about 31 years, S/o Late K.Balasubramanyam, D.No. 19-14-300/4, Raghavendra Nagar, 6th cross, Srinivasa Kalyna Mandapam Backside, Tirupati, Tirupati Dist. A.P.,
R25 : Likitha, aged about 28 years, W/o Suresh, Meghana Apartment -23-8-49, jayasankar Nagar, Annamaiah Marg, Air By-pass road, MR palle, Tirupati, Tirupati district, A.P.,
.....Respondent No.21,23 and 25
Please take notice that, the above case was filed by the DHR's against you and some others for execution of decree in the above court and same is posted on: 04-04-2024. Hence you are here by directed to attend before the above court at about 10.30 A.M either by person or through Advocate. Otherswise the above case will be decided an exparty.
Hg. date : 04-04-2024.
Sri. G. Raja Reddy, B.Com, LL.B.,
Sri. P. Kumarvel, B.Com, LL.B.,
Advocates, Puttur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- JUDICIAL 1st CLASS MAGISTRATE :: PUTTUR
E.A. No.80 / 2019, E.A. No.234 / 2008
E.P. No.762005, O.S. No. 327 / 1987
BETWEEN :
K. Subbaramaraju (Died)
K. Lakshmamma and 3 others ....Decree - Holders
AND:-
K. Nagaiah Naidu (Died)
K. Lakshmamma and others
.....Judgment - Debtors
NOTICE TO RESPONDENTS NO.21 :-
R21 : Aruna, W/o Late Krishnamoorthy, Hindu aged about 42 years, Bazar Street, Vadamalapeta Village and Mandal, Tirupati district
.....Respondent No.21
Please take notice that, the above case was filed by the DHR's against you and some others for execution of decree in the above court and same is posted on: 04-04-2024. Hence you are here by directed to attend before the above court at about 10.30 A.M either by person or through Advocate. Otherswise the above case will be decided an exparty.
Hg. date : 04-04-2024.
Sri. G. Raja Reddy, B.Com, LL.B.,
Sri. P. Kumarvel, B.Com, LL.B.,
Advocates, Puttur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- JUDICIAL 1st CLASS MAGISTRATE :: PUTTUR
E.A. No.49 / 2021, E.A. No.234 / 2008
E.P. No.762005, O.S. No. 327 / 1987
BETWEEN :
K. Subbaramaraju (Died)
K. Lakshmamma and 3 others ....Decree - Holders
AND:-
K. Nagaiah Naidu (Died)
K. Lakshmamma and others
.....Judgment - Debtors
NOTICE TO RESPONDENTS NO.21 :-
R21 : Aruna, W/o Late Krishnamoorthy, Hindu, aged about 42 years, Bazar Street, Vadamalapeta Village and Mandal, Tirupati district.
.....Respondent No.21
Please take notice that, the above case was filed by the DHR's against you and some others for execution of decree in the above court and same is posted on: 04-04-2024. Hence you are here by directed to attend before the above court at about 10.30 A.M either by person or through Advocate. Otherswise the above case will be decided an exparty.
Hg. date : 04-04-2024.
Sri. G. Raja Reddy, B.Com, LL.B.,
Sri. P. Kumarvel, B.Com, LL.B.,
Advocates, Puttur.